APMUL003-48/01/1/2006-TC February 2008

## ఖుర్ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖెజారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియేగించుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాము.


మా వద్ద ఖుర్ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **తెలుగు 30 భాగాలు** | - | **రూ. 300/-** |
| **ఉర్దూ 30 భాగాలు** | - | **రూ. 300/-** |
| **ఇంగ్లీష్ 30 భాగాలు** | - | **రూ. 400/-** |

వాస్తవాలను అవాస్తవాలను మీ ముందు ఉంచే ఏకైక మాస పత్రిక

**చదవండి చదివించండి!**



Contact Address :-

**FIKRE AKHIRATH**

**(TELUGU MONTHLY)**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**


Rs. 10/-

Printed at:
Front Line Printers S.No. 276, Sai Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyd. (A.P.)

K2224/PRESS 5B/105/06-07

సంచిక నెం. 8 ఫిబ్రవరి 2008

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# FIKRE AKHIRATH

Monthly Magazine

فکرِ آخرت

Reg. No. 2164


**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878

ప్రకాశకులు

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

సంచిక నెం. 8 ఫిబ్రవరి 2008

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# FIKRE AKHIRATH

Monthly Magazine

فکر آخرت

Reg. No. 2164

**చీఫ్ ఎడిటర్**

**ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు**

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ 9866752878

ప్రకాశకులు

**ఇదారా ఫిక్రె ఆఖిరత్**

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

## ఖుర్‌ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్‌ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్‌ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్‌ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖెజారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాము.

మా వద్ద ఖుర్‌ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **తెలుగు 30 భాగాలు** | - | **రూ. 300/-** |
| **ఉర్దూ 30 భాగాలు** | - | **రూ. 300/-** |
| **ఇంగ్లీష్ 30 భాగాలు** | - | **రూ. 400/-** |

వాస్తవాలను అవాస్తవాలను మీ ముందు ఉంచే ఏకైక మాస పత్రిక

**చదవండి చదివించండి!**

Contact Address :-
**FIKRE AKHIRATH**
(TELUGU MONTHLY)
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

Rs.10/-
Printed at:
Front Line Printers ... Sai Krupa Market, Mahboob Mansion, Malakpet, Hyd. (A.P.)
K2224/PRESS SB/105/06-07



## సఫర్ మాస అపశకునం దాని వాస్తవికత

إِنَّ عِدَّةَ الشُّهُورِ عِندَ اللَّهِ اثْنَا عَشَرَ شَهْرًا فِي
كِتَابِ اللَّهِ يَوْمَ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ مِنْهَا
أَرْبَعَةٌ حُرُمٌ ذَٰلِكَ الدِّينُ الْقَيِّمُ فَلَا تَظْلِمُوا
فِيهِنَّ أَنفُسَكُمْ

అల్లాహ్ ఆదేశం :-

యదార్థం ఏమిటంటే మాసాల సంఖ్య అల్లాహ్ (త) భూమ్యాకాశాలను సృష్టించినప్పటి నుండి అల్లాహ్ గ్రంథంలో పన్నెండు మాత్రమే, అయితే వీటిలో నాలుగు శుభాలు గలవి, ఇదే సరైన నిర్ధారణ. (అత్తౌబహ్ - 36)

ప్రవక్త (స) తన హజ్ ప్రసంగంలో ఇలా ఉపదేశించారు.

అల్లాహ్ (త) భూమ్యాకాశాలను సృష్టించినప్పటి దినంలా కాలం తన వాస్తవ స్థితికి చేరుకుంది. చూడండి సంవత్సరానికి 12 మాసాలు, వాటిలో నాలుగు శుభాలు గౌరవోన్నతులు గలవి. జుల్‌ఖఅదహ్, జుల్‌హిజ్జహ్, ముహర్రమ్ మరియు రజబ్ ఇది జమాదిస్సానీ మరియు షాబాన్‌ల మధ్య వస్తుంది.

పై హదీసులో నాలుగు నెలలు శుభాలు గౌరవోన్నతులు గలవని పేర్కొనడం జరిగింది. అంటే మిగతా నెలలకు ఎటువంటి ప్రాముఖ్యత గౌరవంలేదని, మిగతానెలలు అశుభం, అపశకునమని ఎంత మాత్రం కాదు. అలా భావించడం చాలా పెద్ద పొరపాటు. అయితే వివిధ నెలలకు వివిధ ప్రత్యేకతలు ప్రాముఖ్యతలు ఉన్నాయని ఖుర్‌ఆన్ హదీసులలో పేర్కొనడం జరిగింది. రమజాన్ ప్రాముఖ్యత, జిల్‌హిజ్జహ్ ప్రాముఖ్యత మొదలైనవి. అల్లాహ్ (త) ఏసంవత్సరాన్నీ, ఏనెలనూ, ఏదినాన్ని అశుభంగా, అపశకునంగా, వ్యర్థంగా నిర్ణయించలేదు. పైన పేర్కొన్న ఖుర్‌ఆన్ వాక్యంలోనూ హదీసులోనూ ఎటువంటి అపశకునం, అశుభం గురించి పేర్కొనడం జరగలేదు. అయితే ఇవన్నీ దైవసూచనలే. మానవులు వీటిద్వారా ఆలోచించాలని, పరికించాలని, అల్లాహ్ (త) సృష్టి సమర్థత, గొప్పతనం పట్ల గట్టినమ్మకం, ధృఢ విశ్వాసం కలిగి ఉండాలని

అల్లాహ్ ఆదేశం :-

إِنَّ فِي خَلْقِ السَّمٰوٰتِ وَالْأَرْضِ
وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ لَآيٰتٍ لِّأُولِي الْأَلْبَابِ ﴿١٩٠﴾
الَّذِينَ يَذْكُرُونَ اللّٰهَ قِيَامًا وَّقُعُودًا وَّعَلٰى جُنُوبِهِمْ
وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ السَّمٰوٰتِ وَالْأَرْضِ ۚ رَبَّنَا مَا
خَلَقْتَ هٰذَا بَاطِلًا ۚ سُبْحٰنَكَ فَقِنَا عَذَابَ النَّارِ ﴿١٩١﴾

భూమ్యాకాశాల సృష్టిలోనూ రాత్రీ పగలు ఒక దాని తరువాత ఒకటి రావడంలోనూ, వివేకవంతుల కొరకు ఎన్నో సూచనలు ఉన్నాయి. వీరు కూర్చున్నా, నిల్చున్నా, పడుకున్నా అల్లాహ్‌ను స్మరిస్తూ ఉంటారు. ఇంకా భూమ్యాకాశాల సృష్టి గురించి ఆలోచిస్తూ ఉంటారు. ఇంకా "ఓమాప్రభూ! నీవు ఇదంతా వ్యర్ధంగా, నిర్లక్ష్యంగా సృష్టించలేదు, నీవు పరిశుద్ధుడవు కనుక మమ్మల్ని నరక బాధ నుండి మమ్మల్ని కాపాడు "అని ప్రార్ధిస్తారు. (ఆలిఇమ్రాన్ - 190,191)

అంటే భూమ్యాకాశాలకు, రాత్రీ పగలకు ఇంకా ప్రతి విషయానికి అల్లాహ్‌యే సృష్టికర్త, రాత్రీ పగలు, నెలలు సవత్సరాలు కలిసే కాలం అనబడతాయి. ప్రత్యేకంగా ఏకాలమైనా, ఏ సంవత్సరమైనా, ఏ నెలైనా, ఏదినమైనా అశుభంగా, అపశకునంగా ఉండదు, అయితే పాపకార్యాలు చెడుకార్యాలు చేసేవారే అపశకునం గలవారు, అశుభం గలవారు, చెడ్డవారు.

అజ్ఞానకాలంలో ప్రజలు కల్పితనమ్మకాలవల్ల సఫర్ మాసాన్ని అశుభంగా, అఫశకునంగా భావించేవారు. ఇంకా ఈ నెలలో ఎటువంటి శుభాలు, ప్రత్యేకతలు, గొప్ప తనాలు లేవని భావించేవారు. ఈ నెలలో యుద్ధాలు, పోరాటాలు చేసేవారు, ఇళ్ళను ఖాళీ చేసి వెళ్ళి పోయేవారు. దోపిడీలు, హత్యలు చేసేవారు. వీరి ఈ పాపకార్యాల ఫలితంగా సఫర్ మాసం వారి దృష్టిలో అశుభంగా, అపశకునంగా భావించబడింది. కాని సఫర్ మాసం దానంతట అది అశుభం, అపశకునం కీడుచేకూర్చేదీ ఎంత మాత్రం





కాదు. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తనూ విశ్వసించనివారే ఇటువంటి మూఢ నమ్మకాలు కలిగిఉంటారు. అంతే కాక ఇటువంటి వారు ఎల్లప్పుడూ మూఢాచారాలకు గురవుతూ ఉంటారు. వీటి ఫలితంగానే చాలా జాతులు తమ ప్రవక్తలను సైతం అశుభం కలవారుగా దరిద్రులుగా తీర్మానించుకున్నారు. ఫలితంగా కఠిన శిక్షలకు గురయ్యారు.

ఖుర్ఆన్‌లో ఒక చోట ఇలా పేర్కొనడం జరిగింది :- وَلَقَدْ أَرْسَلْنَا إِلٰى

ثَمُودَ أَخَاهُمْ صٰلِحًا أَنِ اعْبُدُوا اللّٰهَ فَإِذَا هُمْ فَرِيقٰنِ
يَخْتَصِمُونَ ﴿٤٥﴾ قَالَ يٰقَوْمِ لِمَ تَسْتَعْجِلُونَ بِالسَّيِّئَةِ قَبْلَ
الْحَسَنَةِ ۚ لَوْلَا تَسْتَغْفِرُونَ اللّٰهَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٤٦﴾
قَالُوا اطَّيَّرْنَا بِكَ وَبِمَنْ مَّعَكَ ۚ قَالَ طٰٓئِرُكُمْ عِنْدَ اللّٰهِ بَلْ
أَنْتُمْ قَوْمٌ تُفْتَنُونَ ﴿٤٧﴾

సమూద్ జాతివైపునకు మేము వారి సోదరుడు సాలిహ్‌ను "అల్లాహ్‌నే ఆరాధించండి "అనే సందేశంతో పంపాము. అప్పుడు వారు ఒక్కసారిగా ఘర్షబకు తలపడే రెండు వర్గాలుగా విడిపోయారు సాలిహ్ (అ) ఇలా అన్నారు. "నా జాతి ప్రజలారా! మేలుకుబదులు కీడు కోసం ఎందుకు తొందర పెడుతున్నారు? క్షమాభిక్షకోసం అల్లాహ్‌ను ఎందుకు అర్ధించరు? మిమ్మల్ని కనికరించవచ్చు కదా? "అప్పుడు వారు ఇలా అన్నారు "మేము నిన్నూ నీ సహచరులనూ అపశకునపు చిహ్నాలుగా భావిస్తున్నాము. "సాలిహ్ (అ) ఇలా సమాధానం ఇచ్చారు. "మీశకునాలన్ని అల్లాహ్ వద్దనే ఉన్నాయి. వాస్తవం ఏమిటంటే, మీరు పరీక్షించ బడుతున్నారు." (అన్నమ్ల్ - 45-47)

అదేవిధంగా ఖుర్ఆన్‌లో మరోచోట అల్లాహ్ (త) ఒక పట్టణం వారి ఉపమానాన్ని పేర్కొన్నాడు. అక్కడకు ఆయన తరుపున ముగ్గురు ప్రవక్తలు పంపబడ్డారు. వీరందరూ దైవసందేశాన్ని అందజేసారు. కాని ఆపట్టణవాసులు తిరస్కరిస్తూ ఇలా అన్నారు.

అదేవిధంగా ఖుర్ఆన్‌లో మరోచోట అల్లాహ్ (త) ఒక పట్టణం వారి ఉపమానాన్ని పేర్కొన్నాడు. అక్కడకు ఆయన తరుపున ముగ్గురు ప్రవక్తలు పంపబడ్డారు. వీరందరూ దైవసందేశాన్ని అందజేసారు. కాని ఆపట్టణవాసులు తిరస్కరిస్తూ ఇలా అన్నారు.

قَالُوٓا

إِنَّا تَطَيَّرْنَا بِكُمْ لَئِن لَّمْ تَنتَهُوا لَنَرْجُمَنَّكُمْ وَلَيَمَسَّنَّكُم

مِّنَّا عَذَابٌ أَلِيمٌ ﴿١٨﴾ قَالُوا طَائِرُكُم مَّعَكُمْ أَئِن

ذُكِّرْتُم بَلْ أَنتُمْ قَوْمٌ مُّسْرِفُونَ ﴿١٩﴾

మేము మిమ్మల్ని ఒక దుశ్శకునంగా పరిగణిస్తున్నాము. మీరు దీన్ని మానుకోకపోతే, మేము మిమ్మల్ని రాళ్ళతో కొట్టి చంపేస్తాము మీకు మా తరపు నుండి వ్యధాభరితమైన శిక్షచుట్టు ముట్టుతుంది. దానికి దైవప్రవక్తలు ఇలా సమాధానం ఇచ్చారు. "మీ అపశకునం మీ వెంటే ఉంది. ఇదంతా మీరు బోధించ బడటం వల్లనే కదా? అసలు సంగతి ఏమిటంటే మీరు హద్దు మిరి ప్రవర్తిస్తున్నారు. (యాసీన్ - 18,19)

మనకు ఏకష్టం వచ్చినా, ఏ ఆపద వచ్చినా అది అపశకునం, దుశ్శకునం అశుభ వల్ల రానే రాదని, అది దైవ నిర్ణయం ప్రకారమే వస్తుందని ఖుర్ఆన్ గ్రంధంలో తెలియ పర్చడం జరిగింది. అల్లాహ్ ఆదేశం :-

مَآ أَصَابَ مِن مُّصِيبَةٍ

فِى ٱلْأَرْضِ وَلَا فِىٓ أَنفُسِكُمْ إِلَّا فِى كِتَٰبٍ مِّن قَبْلِ أَن نَّبْرَأَهَآ إِنَّ

ذَٰلِكَ عَلَى ٱللَّهِ يَسِيرٌ ﴿٢٢﴾

భూమిపైగానీ, మీపైగానీ వచ్చే ఏ ఆపద అయినా, దానిని మేము ఉనికిలోనికి తీసుకు వచ్చేముందు ఒక గ్రంధంలో వ్రాయ బడకుండా ఉండదు. అలాచేయటం అల్లాహ్ కు ఎంతోసులభం. (అల్‌హదీద్ - 22)

అంతే కాక మరో హదీసులో కూడా ఇలా ఉంది.





قال ذكرت الطيرة عند رسول ـ

الله صلى الله عليه وسلم فقال احسنها الفال ولا ترد مسلما

فاذارآى احدكم مايكره فليقل . اللهم لايأتي بالحسنات الا انت

ولا يدفع السيئات الا انت ولاحول ولا قوة الابك ـ (ابوداودمترجم

ج ـ ٣ ص ٢٠٧)

అహ్మద్ అల్‌ఖర్‌షి ఉల్లేఖన :- అంటే ప్రవక్త (స) సన్నిధిలో శుభ, అశుభ సూచికల గురించి ప్రస్తావించబడింది. అప్పుడు ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు "దాని అన్ని విధానాల కంటే చీటీలు వేయడం మంచిది, ఆది ఏముస్లిమ్‌నీ అతడు ఉద్దేశించిన దాన్నుండి దూరం చేయదు. ఒక వేళ మీలో ఎవరైనా తాను చెడుగా భావిస్తున్న దాన్ని చూస్తే ఇలా పలకాలి "ఓ అల్లాహ్ నీతప్ప ఇంకెవ్వరూ మంచిని చేకూర్చలేరు ఇంకా నీతప్ప ఇంకెవ్వరూ చెడును వారించ లేరు. ఇంకా చెడు నుండి దూరంగా ఉండటంగానీ మంచి చేయటంగానీ నీ అనుగ్రహం సహాయాల వల్లనే. (అబూదావూద్ అనువాదం 3/207)

అజ్ఞాన కాలం నాటి ప్రజల్లో దుశ్శకునం, అపశకునం, దారిద్ర్యం, భూతాత్మలు, ప్రేతాత్మలు మొదలైన ముఢ నమ్మకాలు ఉండేవి. ఇస్లాం ఈ మూఢ నమ్మకాలను ఖండిస్తూ

لاعدوى ولا طيرة فى الاسلام"

వ్యాధులు ఒకరి నుండి ఇంకొకరికి సోకడం, ఇంకా వస్తువులను జంతువులను దారిద్ర్యకారకులుగా, కీడు సూచకాలుగా భావించడం ఇవన్నీ నిరాధారమైనవని మరో ఉల్లేఖనలో "ఏవస్తువులోనూ దారి ద్ర్యం లేదని కూడా తేల్చి చెప్పింది.

అయితే చాలా విచారకరమైన విషయం ఏమిటంటే చాలా మంది ముస్లిములు ఇప్పటికీ అజ్ఞాన కాలం నాటి అంధ విశ్వాసాలనే అనుసరిస్తున్నారు. కుక్కలేదా గుడ్లగుబ అరచినా లేదాపిల్లి అడ్డం వచ్చినా అపశకునంగా, అశుభంగా భావిస్తున్నారు. ఇంకా ప్రవక్త (స) అనారోగ్యానికి గురి అయింది సఫర్ మాసంలోనే కాబట్టి సఫర్ మాసమంతా అశుభమయంగా భావిస్తున్నారు.

పైగా ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు

''لاعدوی ولاھامۃ ولاصفر'' (بخاری ص ۸۵۷)

అల్లాహ్ ఆజ్ఞలేకుండా ఒకరి వ్యాధి మరొకరికి ఎంత మాత్రం శోకదు. శుభ అశుభ సూచకాలుగా భావించడము సరికాదు. ఇంకా సఫర్ మాసము అశుభమైనదీ కాదు.

ఇన్ని ప్రవక్త (స) బోధనలు ఉన్నా ముస్లిములు సఫర్ నెలను ఎంత అపశకునంగా భావిస్తారంటే వివాహశుభకార్యాలుగానీ, ఇతర శుభకార్యాలుగానీ ఈ మాసంలో నిర్వహించరు. ఈనెలలో శుభకార్యాలు చేయటాన్ని అశుభంగా భావిస్తారు. ఒకవేళ వివాహం జరిగినా నూతన వధువును సఫర్ మొదటి 15 రోజుల వరకు అత్త వారింటికి రానివ్వరు ఆమెను పుట్టింటికి పంపివేస్తారు ఎందుకంటే సఫర్ మొదటి 15 రోజులను వీరు అశుభంగా భావిస్తారు. ప్రవక్త(స) తీవ్రంగా వ్యాధికి గురయింది ఈ 13 రోజుల్లోనే అని గుర్తు చేసుకుంటారు. అందువల్లే దీన్ని తేరహ్ తేజీ అని అనడం కూడా జరుగుతుంది అయితే ప్రవక్త (స) వ్యాధికి గురయింది వేరే తేదీల్లో దాన్ని గురించి రాబోయే వాక్యాల్లో వస్తుంది.

ముస్లిములు ఈ నెల యొక్క ప్రారంభదినాలను అశుభంగా భావిస్తూ ఈ నెల చివరి బుధవారాన్ని మాత్రం శుభ సూచకంగా పరిగణిస్తారు. వేడుకలు జరుపుకుంటారు. షికార్లకు బయలు దేరుతారు. ఉద్యాన వనాల్లో, పార్కుల్లో వెళ్ళటాన్ని సాంప్రదాయంగా భావిస్తారు. అంతే కాక ప్రవక్త (స) ఈ నెలలో చివరి బుధవారం నాడే వ్యాధి నుండి స్వస్థత పొందారని, అందువల్ల మేము కూడా ఈ దినాన్ని ఆనంతదాయకమైన, శుభకరమైన దినంగా భావిస్తున్నామని, ప్రవక్త (స) స్వస్థత పొందిన సంతోషంలో పచ్చిక మైదానానికి వెళ్ళారని అందువల్ల మేము కూడా పచ్చిక మైదానాలకు షికార్లకు వెళతాం అని గర్వంగా చెప్పుకుంటారు.

ప్రత్యేకంగా స్త్రీలు భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. అలంకరించుకొని ముస్తాబై విచ్చలవిడిగా తమ ఇళ్ళ నుండి బయలుదేరుతారు. స్త్రీ, పురుషుల మధ్య, యువతీ యువకుల మధ్య ఎటువంటి అడ్డూ అదుపు ఉండదు. ఈ ముస్లిమ్ స్త్రీలనే పండగ నమాజు ఆచరించడానికి ఈ ద్గాహ్‌కు బయలు దేరమంటే మాత్రం ( స్త్రీలకు ఈద్గాహ్‌వెళ్ళడం ప్రసంగంలో, దుఆలలో పాల్గొనడం తప్పనిసరి) ఆ గ్రహం అయిష్టం వ్యక్తం చేస్తారు. కాని వేడుకలకు, జుతర్లకు, షికార్లకు, పర్యాటక





ప్రాంతాలకు వెళ్ళటం సాంప్రదాయంగా శుభకార్యంగా భావిస్తారు. ఇటువంటి ప్రాంతాల్లో స్త్రీ పురుషుల కలయికలు, విచ్చలవిడితనం సిగ్గు మాలిన పనులు మొదలైనవి చూడ్డానికి దర్శన వస్తాయి. అల్లాహ్ (త) మనందరిని ఇటువంటి అధర్మకార్యాల నుండి సిగ్గు మాలిన పనుల నుండి రక్షించుగాక.

తేరహ్‌తేదీ మరియు చివరి బుధవారం యొక్క వాస్తవం ఏమిటంటే అసలు ప్రవక్త(స) ఈ నెల ప్రారంభ పదుమూడు దినాల్లో వ్యాధికీ గురికాలేదు, చివరి బుధవారం నాడు స్వస్థతా పొందలేదు. ఇబ్నెహిబ్బాన్ మరియు ఇతర పండితులు ఖుర్ఆన్, హదీసుల వ్యాఖాన కర్తల అభిప్రాయం; ప్రకారం ప్రవక్త (స) సఫర్ చివరి బుధవారం నాడే మరణావస్థకు గురయ్యారు. ఆవ్యాధి ఉండగానే ఒక రోజుకొంత తేరుకొని ఇద్దరువ్యక్తుల సహాయంతో మస్జిద్‌లోనికి వెళ్ళారు, ప్రజలకు నమాజ్ చదివించారు. ఇంకా హితబోధచేసారు. జ్వరం తీవ్రతప్రవక్త (స)ను లేవనివ్వలేదు. మాట్లాడనివ్వలేదు తలనొప్పి, అశాంతి, ఆందోళన, వేడి, జ్వరం తీవ్రత మరింత పెరిగిపోయింది. తన అనుచరసంఘానికి అమూల్యమైన ఉపదేశాలు ఇవ్వాలనుకున్నారు. అందువల్ల జ్వరం తీవ్రత తగ్గించడానికి ఇలా ఆదేశించారు. هريقوا على من سبع قرب لم تحلل او كيتهن لعلى اعهد الى الناس'' (بخاری ص ٦٣٩)

''నాపై ఏడు కుండల నీళ్ళు నిదానంగా వెయ్యండి ప్రజలకు హితబోధ చెయ్యాలి''

ప్రవక్త (స) ఆసమయంలో ఆయిషహ్ (ర) ఇంటిలో ఉన్నారు ఇతర భార్యలుకూడా అక్కడే ఉన్నారు. حتى تصب عليه من تلك القرب طفق يشير الينابيده ان قد فعلتن (بخاری ٩٣٦)

ప్రవక్త భార్యలు ఆయన ఆదేశాన్ని పాటిస్తూ ప్రవక్త (స) పై ఏడు కుండల నీళ్ళు నిదానంగా వేయటం ప్రారంభించారు చివరికి ప్రవక్త (స) ఇక చాలని తన చేత్తో సైగ చేసారు.

ఆయిషహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) జ్వరం కొంత తగ్గినట్టు అని పించి ఇంటి నుండి మస్జిద్‌లోనికి, వెళ్ళారు. అనుచరులకు నమాజ్ చదివించారు ఇంకా ప్రసంగించారు. ఇది ప్రవక్త (స) మెంబర్‌పై, మరణించడానికి ఐదు రోజుల నుందు చేసిన చివరి ప్రసంగం, ప్రామాణిక హదీసుల్లో ఇలా ఉంది.

عن جندب قال سمعت النبی صلی اللہ علیہ و سلم قبل ان یموت بخمس وھو یقول انی ابرا الی اللہ ان یکون لی منکم خلیل فان اللہ قد اتخذنی خلیلا کما اتخذاللہ ابرھیم علیہ الصلوٰۃ و السلام خلیلا ولوکنت متخذا من امتی خلیلا لا تخذت ابابکر خلیلا الا وان من کان قبلکم یتخذون قبور انبیائھم وصالحیھم مساجد الا فلا تتخذو القبور مساجد انی انھاکم ان ذلک۔(مسلم ج ا۔ص ۲۰۱)

**జున్‌దుబ్ బిన్ అబ్దుల్లాహ్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) మరణానికి ఐదు రోజుల ముందు ఇలా అంటూ ఉండడం నేను విన్నాను "మీలో ఎవర్ని నా స్నేహితుడిగా చేసుకోవాలి అనే దిగులుతో ఉన్నాను. అల్లాహ్ తప్ప ఎందుకంటే అల్లాహ్ (త) నన్ను తన స్నేహితుడిగా చేసుకున్నాడు. ఇబ్రాహీమ్ (అ)ను తన స్నేహితుడిగా చేసుకున్నాడు. ఒకవేళ నా అనుచరసంఘంలో నుండి నేనేవర్నయినా స్నేహితుడిగా చేసుకోదలచితే అబూబకర్‌ను చేసుకునే వాడ్ని. మీరు అప్రమత్తంగా ఉండండి! మీకంటే ముందు తరాల వారు తమ ప్రవక్తల మరియు పుణ్యపురుషుల సమాధులను ప్రార్థనాలయాలుగా చేసుకునేవారు. మీరు కూడా సమాధులను ప్రార్థనాలయాలుగాచేసుకోగలరు. నేను మిమ్మల్ని దాన్నుండి కఠినంగా వారిస్తున్నాను.

ఈ హదీసు ప్రకారం చూస్తే ప్రవక్త (స)కు జ్వరం తగ్గి కొంత ఉపసమనం కలిగిన రోజు సఫర్ మాసంలోని చివరి బుధవారం కాదు. అది రబీఉల్ అవ్వల్ మొదటి గురువారం ఎందుకంటే ఈ సంఘటన జరిగిన ఐదవరోజు 12 రబీవుల్ అవ్వల్ సోమవారం నాడు మరణించారు.





అహ్లెసున్నత్ వల్ జమాఅత్ (బరేల్వీ) సోదరులు సఫర్ మాసంలోని చివరి బుధవారానికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. వారి ప్రముఖ పండితులే మౌలానా అహ్మద్ రజాఖాన్ బరేల్వీగారు సఫర్ మాసంలోని చివరి బుధవారం గురించి ప్రస్తావిస్తూ దీన్ని గురించి ఎటువంటి (ప్రామాణిక వాస్తవాలు లేవని ఇది బిద్ అత్ (కల్పితం) అని పేర్కొన్నారు. చూడండి వారి ఈ పుస్తకం "ఇర్‌షాదాతే ఆలా హజ్రత్" సంకలనకర్త మౌలానా అబ్దుల్ ముబీన్ పేజీ నెం. - 72.

వీరి ఈ పదాలు తీర్మాణం రూపంలో మదీనాపబ్లిషింగ్ కంపనీ బందర్ రోడ్ కరాచీ నుండి ప్రచురితమైన పుస్తకం "అహ్కామె షరీఅతె ముకమ్మల్" లో ఉన్నాయి.

**ప్రశ్న :-** సఫర్ మాసం చివరి బుధవారం గురించి చాలా మంది ప్రజలు ఈరోజే ప్రవక్త (స) స్వస్థత పొందారని ఆరోజు రకరకాల వంటకాలు, మిఠాయిలు మొదలైనవి పంచి పెడతారు. పచ్చిక మైదానాలకు షికార్లకు వెళతారు. దీన్ని గురించి వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల ఆచారాలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఈ దినాన్ని శుభంగా భావించి ఇంట్లోని పాత పాత్రలను విరిచిపారెస్తారు. తావీజులు వెండి బిళ్ళలు మెడలో వేసుకుంటారు. వాటిని మెడలో వేసుకుంటే శుభం కలుగుతుందని, స్వస్థత కలుగుతుందని భావిస్తారు. మరి కొందరు అశుభంగా భావిస్తారు. వీటిని ఇస్లామీయ షరీఅత్ అనుమతిస్తుందా? లేదా? వీటిని పాటించేవాడు! పాపాత్ముడా! పుణ్యాత్ముడా? తెలియ పర్చండి.

**జవాబు :-** సఫర్ మాసంలోని చివరి బుధవారం గురించి వింటున్న వార్తలన్నీ నిరాధారమైనవి. ఆరోజు ప్రవక్త (స) స్వస్థత పొందారన్నది అసత్యం. పైగా ప్రవక్త (స) మరణానికి కారణమైన వ్యాధి సోకింది ఆరోజే, కొందరు ఈ దినాన్ని శుభంగా భావిస్తారు

మరికొందరు అశుభంగా భావిస్తారు అశుభంగా భావించి మట్టి పాత్రలను విరగ్గొట్టడం మూఢాచారం పాపకార్యం, ధనాన్ని వ్యర్థం చేయడం అవుతుంది. పైహదీసులో ప్రవక్త (స) కొంతజ్వరం తగ్గగా తన అనుచరులకు హితబోధచేసారు. కాని షికార్లకు, పార్కులకు వెళ్ళ లేదు.

అల్లాహ (త) ముస్లిములందరికీ ఖుర్ ఆన్ హదీసుల ప్రకారం ఆచరించే,

జీవించే భాగ్యాన్ని ప్రసాదించుగాక !

ముస్లిములను అజ్ఞానాంధకారపు మూఢాచారాల నుండి కల్పితాల నుండి

రక్షించుగాక ! ఆమీన్.

* * * * *